ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
బుధవారం
జనరల్ న్యూస్
9-9-2026


# తాతా మధును తక్షణమే బర్తరఫ్ చేయాలి...

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్...
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన....
- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం....
- బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్....





కేసముద్రం సెప్టెంబర్ 8(ప్రభాత గమనం):

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఆక్షేపమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును శాసన మండలి సభ్యత్వాని నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని కేసముద్రం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సమ్మిగౌడ్ తీవ్రంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. స్పీకర్ పదవికి, దళిత సమాజానికి వ్యతిరేకంగా మాట్లాడటం రాజ్యాంగ విలువలను తీవ్రంగా అవమానించడమేనని నినాదాలు చేశారు.

**- ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ...**

"ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడిన తీరు అత్యంత హేయమైనదన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్య పద్ధతులను కించపరిచే హక్కు ఎవరికీ లేదని తెలిపారు. తాతా మధుపై తక్షణమే అనర్హత వేటు వేసి, శాసన మండలి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టపరంగా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు."ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ స్థానానికి ప్రత్యేక గౌరవం ఉంటుందని, అలాంటి పదవిలో ఉన్న దళిత నేతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని స్థానిక కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పదవికి తాతా మధు అనర్హుడని, ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు,రావుల మురళి, బండారు వెంకన్న, కదిర సురేందర్, వల్లందాసు రవి, తరాల వీరేష్,రాంబాబు,రడెం వెంకన్న, రడెం శ్రీనివాస్,పోలెపాక నాగరాజు, ఆయూబ్ ఖాన్, శ్రీహరి, దామరకోండ ప్రవీణ్,సామల నరసయ్య,కొలిపాక వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్.

కేసముద్రం సెప్టెంబర్ 8(ప్రభాత గమనం):

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారం కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు మరియు తరగతి గదుల పరిశుభ్రతను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించాలని ఆదేశించారు.విద్యార్థులకు బట్టీ పట్టించే పద్ధతి కాకుండా నిత్యజీవిత ఉదాహరణలు, కథలు, ఆటల ద్వారా పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు, అంగన్ వాడీ చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పోషకాహారం మరియు బాలామృతం అందించాలని అధికారులను ఆదేశించారు.తక్కువ బరువు ఉన్న చిన్నారులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్ వాడీ సిబ్బందికి స్పష్టం చేశారు.ప్రాథమిక స్థాయిలోనే బలమైన పునాది పడేలా పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని మండల విద్యాధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ వివేక్, మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

- సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు...
- ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ...
- క్రీడాకారులకు పండ్లు, నీళ్ల బాటిళ్ల అందజేత...
- నెహ్రూ సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు... తెలిపిన నాయకులు



గార్ల ,సెప్టెంబర్ 8 (ప్రభాత గమనం): ఇల్లందు శాసనసభ్యులు, అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని గార్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పలు సేవా కార్యక్రమాలు, వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.?ముందుగా స్థానిక సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం గార్ల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా ప్రాంగణానికి చేరుకుని, పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థి-క్రీడాకారులకు పండ్లు, తాగునీటి బాటిళ్లను అందజేశారు.?వేడుకల్లో భాగంగా గార్ల నెహ్రూ సెంటర్ వద్ద నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.?ఈ కార్యక్రమంలో గార్ల సింగిల్ విండో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హథీరం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగావత్ రాంసింగ్ పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.?అలాగే సర్పంచులు భూక్య రామ్ సింగ్ (మద్రిగూడెం), సిద్ధబోయిన వెంకట్రావు (ముల్కనూర్), మోతిలాల్ (చిన్న బంజర), వీర్య నాయక్ (సీతంపేట), బదవత్ సరోజ (రాంపురం), గూగులోతు ప్రమీల (మద్దివంచ), భూక్య దేవి (బీఆర్ఎన్ తండా), భాను సుశీల (రాజు తండా), పసుపులేటి రమ్య (పోచారం), వీరభద్రం (చిన్న కృష్ణాపురం)లతో పాటు మాజీ జెడ్పీటీసీ ఝాన్సీ లక్ష్మి, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శంషాద్ బేగం, ఉప సర్పంచ్ మహమ్మద్ జెరీనా బేగం పాల్గొన్నారు.?వీరితో పాటు నాయకులు రహీమ్ ఖాన్, పాలిథియా కిషన్, కట్ట శ్రీనివాస్, లెనిన్, కుమార్ గౌడ్, యాకుబ్ పాషా, శ్రీను గౌడ్, కత్తుల ప్రశాంత్, మోహిన్, పల్లా నరసయ్య, ఇమ్రాన్ మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.